## జాపాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

## యోగ పై అవగాహన కార్యక్రమం



2


# నేటి ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

శనివారం 14 జూన్ 2025 | ఎడిటర్ పాలగోని రాజేష్ | పేజీలు 4 | వేల 4




# గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించాలి

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్**

**-యాచారంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యకర్తల సమావేశం**

యాచారం సూర్య న్యూస్ (జూన్ 13):. యాచారం మండలంలో జులై 7 న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమా ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలిమహేష్ అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సుమారు 30 సంవత్సరాలుగా రాజి లేని పోరాటం నిర్వహించారు. మార్పిఎస్ ఉద్యమం, కేవలం మాదిగల కోసము కాకుండా ప్రజా సమస్యలపై న పోరాటాలు నిర్వహించారు. చిన్నారులకు గుండె జబ్బులు, ఆపరేషన్లు కోసం, ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులకు పింఛన్లు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులలో ప్రమోషన్లు కోసం ఉద్యమాన్ని నడిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కే మహేష్, చింతపట్ల %మీరా% గ్రామ అధ్యక్షుడు జోగు సత్యం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సతీష్, మస్కు బన్నీ, మచ్చ జంగయ్య, సిద్దు, జె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కార కోసం కృషి


**-డిప్యూటీ తహసిల్దార్ కీర్తి సాగర్**

యాచారం సూర్య న్యూస్ (జూన్ 13):.
భూభారతిలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సాగర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో నక్కర్త లో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అసైన్మెంట్, భూదాన్, ఇనాం, పట్టా భూములు అర్హులైన రైతులందరికీ ఆన్లైన్లో ఎక్కించడానికి ప్రభుత్వ ఆదేశాలను రెవిన్యూ అధికారులు కృషి చేస్తామని తెలిపారు. రైతులందరూ సభ్యునిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళి, స్పెషల్ ఆఫీసర్, రవీందర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సీబీఎస్ఈ కరికులం పేరుతో సెంట్ జోసెఫ్ స్కూల్ మోసాలు..

హయత్ నగర్-ప్రభాత సూర్య:
స్కూళ్లు ఓపెన్ అయ్యాయి. విద్యార్థుల అడ్మిషన్ కోసం స్కూళ్లు తల్లిదండ్రుల వెంట పడుతాయి. తల్లి దండ్రులు తమ పిల్లలకు ఉత్తమ విద్య అందించాలని, జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలు ఉన్న స్కూళ్ళలో.. అడ్మిషన్ కోసం చూస్తారు. ఇదే అదనుగా ఫేక్ స్కూల్స్ ఎక్కువ అయ్యాయి. సీబీఎస్ఈ వంటి కరికులం ఉందని మోసం చేస్తున్నాయి. ఇదే కోవాలో మోసాలకు దిగిన సెంట్ జోసెఫ్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు. హయత్ నగర్ లోని ఈ స్కూల్ కొన్నేళ్లుగా సీబీఎస్ఈ కరికులం ఉందని.. అడ్మిషన్ తీసుకుంటోంది. తల్లి దండ్రులు ఇది గమనించక... తమ పిల్లలను చేర్పించారు. ఈ స్కూల్ లో ఫిజులం కొనసాగుతోంది. లక్షల్లో ఫీజులు వసూల్ చేస్తున్నారు. ఐతే ఈ మోసం గమనించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం విద్యాశాఖకు ఫిర్యాదు చేసింది. సెంట్ జోసెఫ్ స్కూల్ సీబీఎస్ఈ కరికులం ఉందని.. ఉత్తమ బోధన చేస్తామని.. అనేక ప్రకటనలు ఇచ్చి తల్లిదండ్రులను మోసం చేసిందని..రంగా రెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారికి టి. బి. ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిర్యాదు చేసారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం
Regd. No. 108/10
TELANGANA B.C. SANKSHEMA SANGAM
B.C. Bhavan, H.No. 3-6-427/1, 2nd Floor, Street No. 4 & 5, Beside Taruni Jwellers, Himayat Nagar, Hyderabad - 500029



date: 09/06/2025

To
The Collector/district educational officer Rangareddy
subject: please take action immediately

In Hayathnagar village of Hayathnagar Mandal, St. Joseph High School ( EkaShila group of schools ) doesn't have any CBSE recognition, but they are taking admissions under the name of CBSE curriculum, and also in the name of CBSE curriculum they are collecting more and more fees'es minimum 70.000 from parents.and openly they are publicityzing CBSE curriculum in name plates and name boards and pomplets and all publicity , so they are brutally cheating simultaneously parents, students and education department also. so please file a cheating case and take immediate action against that school management

V. Shiva kumar
State Spokes Person
+919394736326

# బండ లేమూర్ - పొర్లగడ్డ రోడ్డును వెంటనే రిపేర్ చేయించాలి.

**-మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ.**



మంచాల, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 12గురువారం కురిసిన వర్షానికి బండ లేమూర్ పొర్లగడ్డ రోడ్డు కొట్టుకుపోయి ఆర్టీసీ బస్సు అగిపోయినందున వెంటనే ఆ రోడ్డును రిపేర్ చేయించాలని మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం కురిసిన వర్షాలకు బండ లేమూర్ పొర్లగడ్డ రోడ్డుపై గుంతలు, వారెలు పడి రాకపోకలకు ఆటంకం ఏర్పడి ఆర్టీసీ బస్సు ను ఆర్టీసీ అధికారులు నిలిపివేశారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా యాధాద్రి ,నల్లగొండ జిల్లాలకు చెందిన అనేక గ్రామాల ప్రజలకు ఇక్కడ నడుస్తున్న ఆర్టీసీ బస్సు ఎంతో సౌకర్యంగా ఉందని అన్నారు. ఈ బస్సు ఆపివేయడం వలన ప్రజలకు అసౌకర్యంగా ఉన్నదని వెంటనే ఆ రోడ్డుకు రిపేర్ చేసి బస్సు నడిచేలా చూడాలని స్థానిక ఎంపి,ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులను కోరుతున్నట్లు చెప్పారు. గతంలో రోడ్డు రిపేర్ కి ప్రత్యేక నిధులు కేటాయించి రిపేర్ చేయడం జరిగింది. తాత్కాలికంగా రిపేర్లు చేస్తే ప్రతిసారీ వర్షాకాలంలో కొట్టుకపోతుందని



అన్నారు. శాశ్వితంగా ఉండేటట్లు బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ముమ్మరంగా కొనసాగుతున్న 100రోజులు యాక్షన్ ప్లాన్

ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్యప్రతినిధి జూన్ 13 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఇబ్రహీంపట్నం పురపాలక సంఘ కార్య క్రమంలో అధికారులు, సిబ్బందితో ఆదర్శనగర్ లో కమీషనర్ రవీందర్ సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికలో భాగంగా చేయవలసిన యాక్టివిటీస్ పై అవగాహన కల్పించారు. అందులో భాగంగా ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ పరమైన పనులు, పెద్ద మురికి కాలువలు, నాళాలు, సోషల్ మీడియా క్యాంపెయిన్, పొడి తడి చెత్తలపై ఇంటింటికి అవగాహన సమావేశాలు, వాల్ పెయింటింగ్స్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, దోమల నివారణ, పరిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్స్, ర్యాలీలు నిర్వహించాలన్నారు.



ట్రేడ్ లైసెన్స్ గుర్తించుట, ఇంటి నల్ల కనెక్షన్లను ఆన్లైన్ చేయుట,వీధివిక్రయదారుల సంఘాలు ఏర్పాటు చేయుట, మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ ఇచ్చుట, స్ట్రీట్ వెండింగ్ జోన్లను సమీక్షించుట, కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు చేయుట, ఓవర్ హెడ్ టాంక్స్ శుభ్రం చేయుట, లోతట్టు ప్రాంతాలు పూడ్చుట, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం, శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించడం, మురికి కాలువ మరియు నాళాలపై మెష్ ఏర్పాటు చేయుట నిర్వహించడం మొదలగు పనులను చేయాలన్నారు. పట్టణంలో అమలు చేయుటకు గాను వాటి అధికారులకు, రిసోర్స్ పర్సన్ లకు కమిషనర్ దిశా నిర్దేశం చశారు. ఈవంద రోజులు ప్రణాళికలలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో అమలు చేస్తారని ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు ప్రజలందరూ ఇందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు విద్యాతో జ్ఞానం నైపుణ్యత పెరుగుతుంది..

**- అక్షరాభ్యాసం లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి**



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 13) : విద్య ద్వారా విద్యార్థులు జ్ఞానం, నైపుణ్యాలు మరియు విలువలను పొందుతారు,
కేశంపేట్ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి అన్నారు. కేశంపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక విద్యా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. మరియు విద్యార్థుల శిక్షణా సాధనాలైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, మరియు స్కూల్ యూనిఫార్ములు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించడంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ...విద్య ద్వారా విద్యార్థులు జ్ఞానం, నైపుణ్యాలు మరియు విలువలను పొందుతారని, విద్య ఎవరికి అయినా పునాదని. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులు ఎక్కువగా వెనుకబడిన తరగతులకు చెందిన వారని ఆమె అన్నారు. ప్రోత్సాహం, తగిన శిక్షణ అవసరమని ఆమె అన్నారు. ఈ చిన్నపాటి కృషి వారి భవిష్యత్ నిర్మాణానికి కొంత తోడ్పడాలని నా ఆశ అని ఆమె తెలిపారు. బాల బాలికల హక్కు చదువు అని, పేర్కొన్నారు.అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లోని పరిస్థితులు మెరుగయ్యాయని, ఉపాధ్యాయుల కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిఒక్కరు ఒక అడుగు వేస్తేనే సమాజం ముందుకు సాగుతుందని ఆమె అన్నారు. రాజకీయ నాయకులు కేవలం పదవుల్లో మాత్రమే కాకుండా, పదవికి ముందు మరియు తరువాత కూడా సేవా దృక్పథంతో ఉండాలి అంటూ సమాజ సేవ పట్ల తన అంకితభావాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఏంఈఓ చంద్ర శేఖర్, ఇంచార్జీ ఎంపిడిఓ కిష్టయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు విద్యావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. అప్పారావు, ఉపాధ్యాయులు సీతారామ్, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి, అనసూయమ్మ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ దివ్య సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల
తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యా సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# జాపాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ పై అవగాహన కార్యక్రమం



మంచాల, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 12
శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతుంది. దీని మూలాలన్నీ భారత్ లోనే ఉన్నాయి వేద కాలం నుంచి భారతదేశంలో యోగ ఉంది. స్వామి వివేకానంద పశ్చిమ దేశాలకు యోగాను (1863- 1902) పరిచయం చేసి వ్యాప్తిలోకి తెచ్చారు.శరీరం ప్రతి అవయవం బలంగా పుంజుకొని శక్తివంతంగా తయారవడంలో మానసినకంగా బుద్ధిబలాలు కూడా పెరగడంలో యోగ ఉపయోగపడుతుంది. ఆయష్ వారు నిర్వషిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న నిర్వహిస్తున్న సందర్భంగా ముందుగా యోగా దినోత్సవ దశాద్దపు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం జాపాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యోగ ఇన్సక్టర్ భాస్కర్ హాజరై విద్యార్థులకు శిబిరంలో యోగా శిక్షణపై అవగాహన కల్పించారు .

# షాద్ నగర్ నియోజకవర్గం బిజెపి ఎస్టీ మోర్చా ఇంచార్జి గా: మోహన్ సింగ్ నియామకం



షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 13)
వికసిత్ భారత్ అమృత్ కాల్ మరియు నరేంద్రమోదీ 11 సంవత్సరాల ప్రభుత్వ పాలన అవగాహన సదస్సుల కై బిజెపి రాష్ట్ర శాఖ అసెంబ్లీ వారిగా బిజెపి ఎస్టీ మోర్చా ఇంచార్జిలను నియమించడం జరిగింది.అందులో భాగంగానే షాద్ నగర్ నియోజకవర్గం ఎస్టీ మోర్చా ఇంచార్జి గా విస్లావత్ మోహన్ సింగ్ ని నియమించడం జరిగింది. మోహన్ సింగ్ మాట్లాడుతూ.. నా పై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత ఇచ్చిన ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ కి, బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కి, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కి, అందె బాబయ్య కు ధన్యవాదములు తెలిపారు.

# మోహన్ సింగ్‌ని ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు

షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 13)
వికసిత్ భారత్ అమృత్ కాల్ మరియు నరేంద్ర మోడీ 11 సంవత్సరాల ప్రభుత్వ పాలన అవగాహన సదస్సులపై అసెంబ్లీల వారిగా 50 అసెంబ్లీల బిజెపి ఎస్టి మోర్చా ఇన్చార్జిలను నియమించడం జరిగింది. అందులో భాగంగానే షాద్ నగర్ ఎస్టి మోర్చా ఇన్చార్జిగా మోహన్ సింగ్ ని నియమించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ నాయకులు మోహన్ సింగ్ ని ఘనంగా శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,అత్తాపురం మహేందర్ రెడ్డి, కంచుకోట మహేష్,రంగన్న గౌడ్, కుడుముల బాల్ రాజ్ , కర్రెద్ల నరేందర్ రెడ్డి, బోయ అశోక్ , అనిల్ కుమార్ గౌడ్,కల్వకోల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై ముత్యాల రామ్మూర్తితో

# ప్రభాత సూర్య ప్రతినిధి ముఖాముఖి

చింతపల్లి, ప్రభాత సూర్య ప్రతినిధి నెట్వర్క్ ఇంచార్జ్ వెంకటేష్ జూన్ 13
చింతపల్లి మండల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం పోలీసు సిబ్బందితో పర్యవేక్షణలో ఉంటున్నామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా "ప్రభాత సూర్య" ప్రతినిధితో కాసేపు ముచ్చటించారు.

**ప్రశ్న: మండలంలో నేరాలను అరికట్టడానికి మీరు తీసుకుంటున్న చర్యలేవి?**

ఎస్సై: నేరాల నియంత్రణకు ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నాం

**ప్రశ్న: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?**

ఎస్ ఐ: ప్రతిరోజు వాహన తనిఖీలు చేస్తూ, డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేస్తూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నాం.

**ప్రశ్న: మత్తు పదార్థాలను అరికట్టడానికి మీరు తీసుకున్న చర్యలు ఏవి?**

ఎస్సై: బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతున్న వారిపై, నిషేధిత వస్తువులను అమ్మే వారిపై గంజాయి,గుడుంబా విక్రయించే వారిపై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటున్నాము.



**ప్రశ్న: ప్రజలకు మీరు ఇస్తున్న సందేశం?**

ఎస్ ఐ: కనీ విని ఎరగని రీతిలో ఆన్లైన్, దోపిడీలు, దొంగతనాలు, భూ కబ్జాలు తదితర మోసాలు జరుగుతున్నాయి. ఏ వైపు నుండి ఎలాంటి ప్రమాదం, ముంచుకు వస్తుందో తెలియదు కనుక ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. పోలీసులు ప్రజల మధ్య మంచి సంబంధాలు కలిగి ఉండాలి.

**ప్రశ్న: గో రక్షణకు చర్యలు తీసుకుంటున్నారా?**

ఎస్ ఐ: హైదరాబాదు- నాగార్జునసాగర్ హైవేపై గోవులను తరలించకుండా వాహన తనిఖీలు చేస్తూ పట్టుపడిన గోవులను గోశాలలకు పంపించి కేసులు నమోదు చేస్తున్నాం. పశువైద్యాధికారులతో కలిసి గోవులను కాపాడు తున్నాం

**ప్రశ్న: నిత్యం ఏ రకమైన కేసులు నమోదు అవుతున్నాయి?**

ఎస్ ఐ: పోలీస్ స్టేషన్ కు ఎక్కువగా భూతగాదాలు, గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలు, దొంగతనాలపై కేసులు నమోదవుతున్నాయి.

**ప్రశ్న: ప్రజలకు మీరు ఇస్తున్న సందేశం ఏమిటి?**

ఎస్ ఐ: శాంతి భద్రతలు కాపాడడం కోసమే మేము నిరంతరం శ్రమిస్తున్నాం. మీ సహకారం మాకు చాలా అవసరం ఏ చిన్న సమస్య అయినా మాకు తెలియజేయండి వెంటనే స్పందిస్తాం.

## విమాన ప్రమాదం చాలా బాధాకరం యస్ యస్ డి

నాగలి గిద్ధ)
గుజరాత్ లోని అహ్మదాబాద్ లో గల ఎయిర్ ఇండియా బోయింగ్ గోర విమాన ప్రమాదంలో 265 మందికి పైగా చనిపోవడం పై సమతా సైనిక్ దళ్ నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు గంగ్వార్ సంజీవ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటన అత్యంత బాధాకరమని గంగ్వార్ సంజీవ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అదుకోవాలని వారు డిమాండ్ చేశారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు..

## దామర్ గిద్ధ పాఠశాలలో 1వ తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చెపించిన : ఎం.ఇ.ఓ నందకిషార్



నాగలి గిద్ధ)
నాగల్ గిద్ధ మండల పరిధిలోని శేరి దామర్ గిద్ధ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహాన్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ బడిబాట కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎం.ఈ.ఓ మండల విద్య అధికారి మన్మధ కిషోర్ వచ్చారు.ఒకటో తరగతిలో చేరిన విద్యార్థి, విద్యార్థినీలకు మండల విద్యాధికారి మన్మధ కిషోర్ సార్ గారి ఆధ్వర్యంలో అక్షరభ్యాస కార్యక్రమము నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహన్ మరియు పాఠశాల సిబ్బంది లక్ష్మణ్, వెంకటలక్ష్మి, రాజ్ కుమార్, శ్వేత పాల్గొన్నారు.

# మూసివేసిన 24గంటల్లో రవీంద్ర భారతి స్కూల్ ఓపెన్




### శ్మశానం పక్కన స్కూల్ రన్ -బిల్డింగ్ సెల్లార్ లో ప్లే గ్రౌండ్ అనుమతులు లేవని ముందు మూసివేత, తర్వాత తెరుచుకున్న స్కూల్ అధికారులను స్కూల్ యాజమాన్యం మేనేజ్ చేసిందా?




రంగా రెడ్డి- ప్రభాత సూర్య:
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో మూతపడిన రవీంద్ర భారతి స్కూల్ మళ్ళీ తెరుచుకుంది. అది కూడా రాత్రికి రాత్రే...మళ్ళీ తెరుచుకుంది. ఒక స్కూల్ నిబంధనలు పాటించలేదు, అనుమతులు తీసుకోలేదు అని మూసేసిన విద్యాశాఖ అధికారులు...అన్ని సక్రమంగా ఉన్నాయని ఓపెన్ చేశారు.
రవీంద్ర భారతి స్కూల్ స్మశానం పక్కన నడుపుతున్నారు బిల్డింగ్ కు ఎన్ఓసి కూడా లేదు. అంతే కాదు స్కూల్ లో కనీస సౌకర్యాలు లేవు.
స్కూల్ అన్నప్పుడు విద్యార్థులకు ప్లే గ్రౌండ్ ఉండాలి. విద్యతో పాటు క్రీడలు ముఖ్యం. కానీ రవీంద్ర భారతి స్కూల్ కి ఆట స్థలం కూడా లేదు. బిల్డింగ్ సెల్లార్ లో పార్కింగ్ కోసం ఉంచిన స్థలాన్ని పిల్లల ఆట స్థలం చేశారు. సెల్లార్ లో ఆట స్థలం ఉండటం నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. కానీ ఇవేమీ పట్టని...స్కూల్ యాజమాన్యం ఇష్టానుసారం వ్యవహరిస్తోంది.
అయితే ఈ కారణాలతో స్కూల్ ని మూసేస్తున్నామని అధికారులే చెప్పారు కానీ స్కూల్ మూసేస్తున్నట్టు ఆర్డర్స్ ఇచ్చిన 24 గంటల్లోనే తెరుచుకుంది.
రవీంద్ర భారతి స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, అనుమతులు లేకుండా పాఠశాల నడుపుతుందని బీసీ సంక్షేమ సంఘం కొన్ని రోజులుగా పోరాటం చేసింది ఆ పోరాట ఫలితంగా రవీంద్ర భారతి స్కూల్ పై విద్యశాఖ అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ...తిరిగి తెరుచుకునేలా ఎలా సాధ్యం అయ్యిందని చర్చ జరుగుతోంది
అధికారులే అమ్ముడుపోయి స్కూల్ ని మళ్ళీ తెరిపించారా?
స్కూల్ మళ్ళీ 24 గంటల్లో తెరుచుకోవడానికి కారణం ఏంటి?
ఆదికారులను స్కూల్ యాజమాన్యం మేనేజ్ చేసిందా? అధికారులకు డబ్బులు అందాయా ? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



# కరస్‌గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ జయశ్రీ మృతి పట్ల విచారణ చేపట్టాలి

నారాయణ ఖేడ్) ప్రభాత సూర్య : నారాయణఖేడ్ నాగలి గిద్ద మండలం లోని ప్రసూతి సమయంలో సరైన వైద్య సేవలు అందకుండా, ఆసుపత్రి వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే జయశ్రీ ప్రాణాలు కోల్పోయారు. ఇది కేవలం వైద్య తప్పిదమే కాకుండా, వ్యవస్థాపిత అసమర్ధతకు నిదర్శనం,అని పలువురు ఆరోపించారు.. జయశ్రీ మృతి పై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి.అన్నారు. బాధ్యులైన వైద్య సిబ్బందిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి.

ప్రతి గర్భిణీకి ప్రోటోకాల్ ప్రకారం వైద్యం అందించేలా సమగ్ర విధానం రూపొందించాలి.ఇంకా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ స్పష్టం చేస్తోంది. లేదంటే ఉద్యమ బాట పట్టే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది. అన్నారు..

**అస్పత్రి సందర్శించిన ఎమ్మార్పీఎస్ బృందం**

నారాయణఖేడ్ జిల్లా ఎమ్మార్పీఎస్ బృందం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రతినిధి బృందం కరస్‌గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించింది. ఇటీవల జరిగిన గర్భిణీ మహిళ జయశ్రీ మరణం గురించి సమగ్ర సమాచారం సేకరించింది. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి వేదనను తెలుసుకున్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ

సంగారెడ్డి ప్రభాత సూర్య : సంగారెడ్డి:వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులో 50 శాతం రాయితీ ప్రకటించింది. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా విద్య అధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని సంగారెడ్డి జిల్లా విద్యాశాధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు యాజమాన్యాలను కోరారు. దీనికి సంబంధించి ఉత్తర్వులను జూన్ 11న విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, ఉపాధ్యక్షులు ఎర్ర. వీరేందర్ గౌడ్ కోరారు. దీనికి డీఈవో వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. ఏదైనా పాఠశాల యాజమాన్యం వినకపోతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉత్తర్వులు జారీ చేయడం పట్ల డీఈవో వెంకటేశ్వర్లుకు సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, కార్యదర్శి ఎర్ర. వీరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని సంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్టులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు గా పూల సంతోష్

జహీరాబాద్ ప్రభాత సూర్య : బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి ఆదేశాల మేరకు అసెంబ్లీ కన్వీనర్ నౌబత్ జగనాథ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ సుధీర్ భండారి బక్కాయ గుప్తా సమక్షంలో జహీరాబాద్ పట్టణ కమిటీని నియమించినట్లు జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా పూల సంతోష్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని నియమనిబంధన పాటించాలని రాబోయే స్థానిక జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిచి మున్సిపల్ పై బీజేపీ జెండా ఎగిరి విధంగా ప్రతి పదాధికారి కార్యకర్త పని చేయాలని క్రమశిక్షణతో పని చేయాలని కమిటీ సభ్యులను తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్టపూర్ పాఠశాలకు నోటు బుక్కులు పంపిణీ చేసిన సంగమేశ్వర్

నాగలి గిద్ద)

నాగల్ గిద్ధ మండల పరిధిలోని ముక్టపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తొర్నల్ సంగమేశ్వర్ 280 కాపీలునోటు బుక్కులు ఉచితంగా పంపిణీ చేశారు.మనుర్ మండల పరిధిలోని తోర్నల్ గ్రామానికి చెందిన సంగమేశ్వర్ గారిని నాగల్ గిద్ధ మండలం పి.ఆర్.టి.యు టిఎస్ అధ్యక్షుడు మాస్టర్ రమేష్ సహాయం అడగగానే 5వెలతో 280 కాపీలను నోటు బుక్కులు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు బాబు శెట్టి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అండగా ఉండి ఒక దాతగా మా పాఠశాలకు 280 కాపీలు అందజేసిన సంగమేశ్వర్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపినారు.పాఠశాల ప్రారంభమైన 2వ రోజు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు అక్షర అభ్యాసం చెప్పినారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ మన్మధ కిషోర్,ప్రధానోపాధ్యాయులు బాబు శెట్టి,ఉపాధ్యాయులు లింగమేశ్వర్,సంగమేశ్వర్,విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ పాలన అభివృద్ధి పై చర్చ కార్యక్రమం

నారాయణ ఖేడ్

సిర్గాపూర్ మండలంలో మల్లన్న గుడి ప్రాంగణం లో బీజేపీ పార్టీ నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో మన భారత దేశం ఎంత అభివృద్ధి చెందింది అనే చర్చ సిర్గాపూర్ మండల నాయకులు , కల్హేర్ మండల నాయకులతో జరిగింది.ఈ కార్యక్రమము ముఖ్యఅతిథులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఈ సీ సభ్యులు అరుణ్‌రాజ్ శేరికార్. విపి రామకృష్ణ, మండల అధ్యక్షులు శంకర్ రావు పటేల్, జి ఎస్ శ్రీనివాసరావు పటేల్, విట్టల్ సాగర్,ఓబీసీ మండల అధ్యక్షుడు సుత్యకాంత్, జి రాజు పాటిల్, కల్హేర్ అధ్యాక్షులు అనిల్ రెడ్డి, అరవింద్, చంద్రశేఖర్, గుండు అనిల్, మల్లేష్, రవితేజ, విఠల్

పదాదికారులు పాల్గొన్నారు. అహ్మదాబాద్ లో జరిగిన విమానాశ్రయం లో మరణించిన వారి ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు. అనంతరం గుడి ప్రాంగణం లో మొక్కలను నాటారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమేభూ భారతి

తుర్కయంజాల్,జూన్ 13(ప్రభాత సూర్య:

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అబ్దుల్లాపూర్ మెట్ మండల తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం తుర్కయంజాల్ లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో వారు మాట్లాడుతు ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సులలో రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు.173అర్జీలు వచ్చాయన్నారు, అర్జీలు సమర్పించిన వారికి సత్వర ఎ పరిష్కారం జరుగుతుందని తెలిపారు.రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఇందిర,రాంబాబు, సర్వేయర్ జ్యోతి, అర్జీదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్వాడీలో చేర్పించండి

తుర్కయంజాల్- ప్రభాత సూర్య :

30నెలలు నిండిన పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూపర్వైజర్ కళ్యాణిఅన్నారు. శుక్రవారం అమ్మ మాట- అంగన్‌వాడీ బాటలో భాగంగా అంగన్వాడి టీచర్ మేతరి స్వప్న తో కలసి ఇంటింటికి తిరుగుతూ 30 నెలలు దాటిన పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు.ఆయమ్మ నాగమణి ఇతరులు

